# బీఆర్ఎస్ సంబురం

- విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనకు వ్యతిరేక పోరులో సక్సెస్
- కేటీఆర్ పిలుపుతో ఉమ్మడి జిల్లాలో పార్టీ శ్రేణుల సంబురాలు

జగిత్యాల, అక్టోబర్ 30 : విద్యుత్ చార్జీలు పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని బీఆర్ఎస్ తిప్పికొట్టింది. సామాన్యులపై భారం పడకూడదనే ఉద్దేశంతో విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఎదుట బలంగా వాదనలు వినిపించి, విజయం సాధించింది. ఫలితంగా ఈఆర్సీ ప్రతిపాదలను తిరస్కరించగా, రాష్ట్ర ప్రజలపై ₹18,500 కోట్ల భారం తప్పింది. ఈ విజయానికి సూచికగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునివ్వగా, బుధవారం ఉమ్మడి జిల్లాలో సంబురాలు చేసుకున్నారు. అంతటా కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. రాష్ట్ర ప్రజలపై అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో ఈఆర్సీ ఎదుట ఉంచడంతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజయం సాధించారని కొనియాడారు. జగిత్యాల జిల్లా కేంద్రంతోపాటు కోరుట్లలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా కేంద్రంలో నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ పాల్గొన్నారు.







కరీంనగర్‌లో మాజీ మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జిల్లా ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు


# మాకొద్దు ఈ ధాన్యం?

- విధి విధానాలపై జీవో నంబర్ 27లో స్పష్టత లేదు
- బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వలేం
- స్పష్టత వచ్చే వరకు ధాన్యం దించుకోం
- కలెక్టర్లకు లేఖ రాసిన రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా రా రైస్‌మిల్లర్లు
- అదే బాటలో కరీంనగర్, పెద్దపల్లి అసోసియేషన్లు
- అధికారులకు సవాల్‌గా మారిన ధాన్యం కొనుగోళ్లు
- ఏఈవోలపై మరింత భారం



రాజన్నసిరిసిల్ల, జగిత్యాల రా రార్రైస్ మిల్లర్లు కలెక్టర్లకు రాసిన లేఖలు

**సీఎంఆర్, సన్నధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన జీవో నంబర్ 27పై మిల్లర్లు ఆగ్రహిస్తున్నారు. కొనుగోళ్లపై ఆంక్షలు విధించిన సర్కారు, చాలా అంశాలపై క్లారిటీ ఇవ్వలేదని మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా రా రైస్ మిల్లర్లు ఒక అడుగు ముందుకేసి, ఏకంగా కలెక్టర్లకే లేఖలు రాశారు. పాత బకాయిలు, మిల్లింగ్ చార్జీలు, పాత గన్నీ సంచులు.. ఇలా చాలా విషయాలపై స్పష్టత వచ్చే వరకు తాము సన్నధాన్యం దించుకునే ప్రసక్తే లేదని ఆ లేఖలో తేల్చిచెప్పారు. ఇదే బాటలో పెద్దపల్లి, కరీంనగర్ రా రైస్ అసోసియేషన్లు ఉండగా, దీంతో సన్నరకం కొనుగోళ్లు అధికారులకు సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దిగివస్తుందా..? లేక ఇంకా ఏమైనా చర్యలకు ఉపక్రమిస్తుందా..? అన్నది తేలాల్సి ఉన్నది.**

కరీంనగర్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ ఎల్లారెడ్డిపేట : ఉమ్మడి జిల్లాలో వానకాలం సీజన్‌లో మొత్తం 9.82 లక్షల పైచిలుకు ఎకరాల్లో వరి సాగైంది. అందులో 6.06 లక్షల ఎకరాల్లో దొడ్డురకం, 3.76 లక్షల ఎకరాల్లో సన్నరకం సాగు చేసినట్టు వ్యవసాయ శాఖ గణాంకాల ద్వారా వెల్లడైంది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం క్వింటాల్‌కు ₹500 బోనస్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు, సన్నరకం ధాన్యం కొనేందుకు వేర్వేరు సెంటర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఫైన్ రకాలు క్వింటాల్‌కు ₹2,320, కామన్ రకాలు ₹2,300 ధర ఉండగా, సన్నరకం ధాన్యం క్వింటాల్‌కు ₹500 బోనస్ ఇస్తామని సర్కారు ప్రకటించింది. గతంలో కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు వడ్లను కొనుగోలు చేసేవారు. అప్పుడు వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈవో) ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ పరికరంతో దొడ్డు, సన్నరకాలు గుర్తించకుండా కేవలం తేమ, తాలు, రాళ్లు తదితర ప్రమాణాల శాతాన్ని పరిశీలించేవారు. ప్రస్తుతం సన్నరకం కొనుగోలుకు గ్రెయిన్ కాలివర్ (డయల్ మైక్రో మీటర్) పరికరాన్ని వినియోగిస్తున్నారు. దీని ద్వారా గింజ పొడువు, వెడల్పు కొలుస్తారు. నాణ్యతను కూడా గుర్తిస్తారు. ఈ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే ప్రభుత్వం ఇచ్చే బోనస్ వర్తిస్తుంది. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, వెడల్పు 2 మీటర్ల కంటే తక్కువగా ఉండి.. పొడవు వెడల్పు నిష్పత్తి, తేమ శాతం ఉన్న ధాన్యంలో కొన్ని గింజల పొట్టు తీసి గ్రెయిన్ కాలివర్ పరికరం సన్న, దొడ్డు రకాలుగా నిర్ధారిస్తుంది.

## కొత్త జీవో తెచ్చిన తంటాలు

సన్నధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇప్పటికే మిల్లర్లు విముఖత చూపుతుండగా, ఈ నెల 30న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 27 అగ్గికి ఆజ్యం పోసినట్టయింది. డిఫాల్టర్లకు ఈ సారి సీఎంఆర్ ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చిన సర్కారు, ఇదే సమయంలో ధాన్యం కేటాయింపులకు సంబంధించి పలు నిబంధనలు విధించింది. ఇప్పటి వరకు బకాయిలేని వారు 10 శాతం బ్యాంకు గ్యారెంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే బకాయిలను పెనాల్టీతో తీర్చిన వారు 20 శాతం బ్యాంకు గ్యారెంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ ఇవ్వాలని, బకాయిలు తీర్చినా పెనాల్టీ కట్టని వారు 25 శాతం బ్యాంకు గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నది. మిల్లర్లకు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో దొడ్డురకం ధాన్యం క్వింటాల్‌కు ₹30, సన్నాలకు ₹40 మిల్లింగ్ చార్జీలు పెంచుతున్నట్టు చెప్పిన సర్కారు, అందులోనూ కొర్రీలు పెట్టింది. గడువులోగా మిల్లింగ్ చేస్తేనే ఈ రేట్లు వర్తిస్తాయని స్పష్టం చేసింది. నిజానికి కొన్నిసార్లు ఎఫ్‌సీఐ గోదాముల్లో బియ్యం నిల్వచేసే సామర్థ్యం లేక కూడా సీఎంఆర్ ఆలస్యమవుతుంది. అటువంటి సందర్భాల్లోనూ మిల్లర్లకు కొత్త మిల్లింగ్ చార్జీలు వర్తించవు. మిల్లర్ తప్పులేనప్పుడు ఆ మిల్లింగ్ చార్జీలు ఎలా చెల్లిస్తారన్న దానిపై క్లారిటీ లేదు. ఇటువంటి అనేక ఆంక్షలపై మిల్లర్లు మండిపడుతున్నారు. అంతేకాదు, నిజాయితీగా నడిచిన మిల్లర్లను, అలాగే తప్పులు చేసి డిఫాల్టర్ అయిన వారిని ఒకే గాడిన కట్టడం ప్రభుత్వానికి భావ్యం కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## సన్న ధాన్యంపై విముఖత

ఆంక్షల నేపథ్యంలో సీఎంఆర్ ధాన్యం తీసుకునేందుకు మిల్లర్లు విముఖ చూపుతుండగా, రా రైస్ మిల్లర్లు మాత్రం ఒక అడుగు ముందుకేసి తెగేసి చెప్పారు. ప్రధానంగా ప్రభుత్వం చెబుతున్నట్టు క్వింటాల్‌కు 67 కిలోల చొప్పున బియ్యం ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల క్వింటాల్‌కు దాదాపు ₹300కుపైగా నష్టం వాటిల్లుతుందని, ఆ నష్టాన్ని ప్రభుత్వం భరిస్తే తాము తీసుకోవడానికి సిద్ధమని, ఈ విషయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే పాత మిల్లింగ్ చార్జీలు, ఇతర బకాయిలు ముందుగా చెల్లించాలని, వీటితో పాటు గన్నీ బ్యాగుల విషయంలో స్పష్టత ఇవ్వాలని, ముఖ్యంగా రైస్‌మిల్లులకు కొత్త గన్నీ బ్యాగులు ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే ప్రస్తుతం పెంచిన మిల్లింగ్ చార్జీలు సరిపోవని, పక్క రాష్ట్రాల్లో పరిశీలించి ఆ మేరకు ఇవ్వాలంటున్నారు. తమ డిమాండ్లపై స్పష్టత వచ్చిన తర్వాతే సన్న ధాన్యం లోడ్‌లు దించుకుంటామని, అప్పటివరకు తమకు ధా న్యం కేటాయింపులు చేయవద్దని జగిత్యాల, రాజన్న సిరిసిల్ల రా రైస్‌మిల్లర్లు తెగేసి చెప్పారు. అవసరమైతే తమను మిల్లింగ్ నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించకుండా తమపై ఒత్తిళ్లు తెచ్చినా ప్రయోజనం ఉండదని కుండబద్దలు కొట్టి ఉన్నతాధికారులకు తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో సన్నధాన్యం కొనుగోళ్లు అనేది అధికారులకు సవాల్‌గా మారింది. ఇప్పటికే మార్కెట్‌కు సన్నధాన్యం వస్తున్నది. అది కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు అలాట్‌మెంట్ చేయాలి. కానీ, మిల్లర్లు దించుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తన విధానంలో ఏమైనా మార్పులు చేర్పులు చేస్తుందా..? లేక మొండిగా ముందుకెళ్లి మిల్లర్లను తన దారిలోకి తెచ్చుకుంటుందా..? అన్న ఉత్కంఠ నెలకొన్నది. కాగా, సన్నధాన్యం గుర్తింపు బాధ్యతను వ్యవసాయ విస్తరణాధికారులకు అప్పగించారు. ఇప్పటికే సవాలక్ష విధులతో సతమతమవుతున్న ఏఈవోలు.. కొత్త బాధ్యతను తీసుకోవడానికి ససేమిరా అంటున్నారు. ఈ పరిణామాలు ఎటువైపు దారితీస్తాయో చూడాలి.

## నేడు దీపావళి



'చీకటి' సర్వ దుఃఖాల చిహ్నం. 'వెలుగు' సకల సంతోషాల సంకేతం. కష్టాల్లోనూ సుఖాలను కలగనాలనే సందేశాన్ని మోసుకుంటూ దీపావళి రానే వచ్చింది. నేటి 'వెలుగుల' వేడుకను వైభవంగా జరుకొకునేందుకు జిల్లా ప్రజానీకం సిద్ధమైంది. దివ్వెల వెలుగులు, పటాకుల జిలుగులను చిన్నా పెద్దా తనివితీరా ఆస్వాదించే తరుణమాసన్నమైంది.

– –జగిత్యాల, అక్టోబర్ 30


దీపావళి శుభాకాంక్షలు
డా. కె. మురళీకృష్ణ
SRI KANAKADURGA EYE HOSPITAL
MRI (RMD) స్కానింగ్ సెంటర్ ప్రక్కన, కరీంనగర్ రోడ్ సిరిసిల్ల

దీపావళి శుభాకాంక్షలు
సాయి గార్డెన్స్
రంగంపల్లి, పెద్దపల్లి, సెల్: 9490978282

దీపావళి శుభాకాంక్షలు
ఠాకూర్ జితేందర్ కోరుట్ల
MA (సైకాలజీ)
PG, Dip Sexuality & Couns
PG, Dip Yoga Therapy
1st AID Practitioner

దీపావళి శుభాకాంక్షలు
మమత ప్రథమ వైద్య చికిత్స కేంద్రం
కె. నరహరి
జనరల్ ప్రాక్టీషనర్

దీపావళి శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు
VANGAPALLY MAHENDER RAO
SRIKANTH PATNANA
SRI VAISHNAVI EXPORTS
SRI VAISHNAVI DEVELOPERS

దీపావళి శుభాకాంక్షలు.
బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు దీపావళి శుభాకాంక్షలు
సరిపల్లి యశ్వంత్‌రెడ్డి
కరీంనగర్

దీపావళి శుభాకాంక్షలు
It's time to give yourself an edge...
We Create Environment to Change Your Destiny
VIVEKANANDA DEGREE & P.G. COLLEGE
Karimnagar, Mobile - 8885522358
www.karimnagarvivekananda.com

దీపావళి శుభాకాంక్షలు.
గంగాధర మండల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు
జోగినపల్లి అనుపమరావు
తహసీల్దార్, గంగాధర మండలం

జిల్లా ప్రజలకు, శ్రేయోభిలాషులకు, ప్రజాప్రతినిధులకు, రైతు సోదరులకు దీపావళి శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ట్రేడర్స్ మరియు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

రైతు సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కరీంనగర్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
సోనమ్ సీడ్ టెక్నాలజీస్ ప్రై.లి.
గ్రా॥ ఈదులగట్టెపల్లి, మం॥ మానకొండూర్, జి॥ కరీంనగర్

దీపావళి శుభాకాంక్షలు
LIVE YOUR DREAM with Pioneers in Legal Education
Courses: LLM (A.D.R)
LLM (Const. Law)
LLB (3 Years Course)
More than 3 Decades of Excellence
JUSTICE KUMARAYYA COLLEGE OF LAW

మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు
షాలిని హాస్పిటల్
3-1-342/1, మొదటి అంతస్తు, కరీంనగర్. హెల్ప్‌లైన్: 988 2020 520, 988 2121 321

శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్
న్యూరో & ట్రామా సెంటర్
దీపావళి శుభాకాంక్షలు
24/7 EMERGENCY SERVICE
కోర్టు ఎదురుగా, కరీంనగర్ హెల్ప్‌లైన్: 9505099108, సెల్: 9535918181

దీపావళి శుభాకాంక్షలు
మండల ప్రజలకు, అధికారులకు, రైతులకు మరియు నాయకులకు దీపావళి శుభాకాంక్షలు..
దోమకొండ మధుసూదన్‌రావు, చైర్మన్

దీపావళి శుభాకాంక్షలు
శ్రీ ధన్వి న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
డా॥ అనిల్ కుమార్ ఆడెపు
MD (Gen.Med), DM (Neuro)
63012 24365
63012 24366

దీపావళి శుభాకాంక్షలు
వెలుముల స్వరూప - తిరుపతిరెడ్డి
చైర్‌పర్సన్
సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ

దీపావళి శుభాకాంక్షలు
ఆడెపు శారద - మురళి
ఆడెపు మురళి బిల్డర్స్ ప్రై.లి., సిరిసిల్ల
సెల్: 98669 93021

దీపావళి శుభాకాంక్షలు
Manira Solar Energy
Our services:
Solar rooftop on-grid
Solar rooftop off-grid
Solar street lights
Solar water heaters
Solar fencing
Cont:8008008422

దీపావళి శుభాకాంక్షలు
కస్టమర్లకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు
K. రాజేష్
శ్రీ రాఘవేంద్ర డ్రైవింగ్ & టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్
DL గ్రౌండ్ ప్రక్కన, గొల్లపల్లి రోడ్, జగిత్యాల. సెల్: 9418555589, 9418555587.

దీపావళి శుభాకాంక్షలు
కట్టెకోల లక్ష్మణ్‌కుమార్
BRS సీనియర్ నాయకులు, సెల్: 9502731361
చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు

దీపావళి శుభాకాంక్షలు
KK VIRAT
UROLOGY, MATERNITY & SUPER SPECIALITY HOSPITAL
Dr.S.SURESH GOUD
MS.MCH (Urology)
Senior Consultant Urologist
Regd No.63337
Dr. SWAPNA K.
MBBS, DGO (OSM)
Senior Consultant, Gynecologist
Infertility Specialist
Regd No.76643
# 3-3-117, Old KK Hospital, Civil Hospital Road, Dr.Street, KARIMNAGAR-505001
Mobile: 7569758776, 9908834396, 0878-3574327

Priya
Pure Milk for a Healthy Life
ప్రియ పాడి రైతులకు, ఏజెంట్లకు, పార్లర్ నిర్వాహకులకు వినియోగదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు.
Priya Milk & Milk Products Pvt. Ltd
(V): Indiranagar, (M) Thimmapur, Karimnagar, Telangana State
Customer Care: 9391541851 | For Agency: 8008102465